క్లుప్తంగా

బకాయిలు చెల్లించాలి

బూర్గంపాడు: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్‌ చేశారు. మంగళవారం సారపాకలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంక్షేమబోర్డు నుంచి కార్మికులకు నెలల తరబడి రావాల్సిన బెనిఫిట్స్‌ రావటం లేదన్నారు. 60 ఏళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.10వేల పింఛన్‌ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సెంగం శ్రీనివాస్‌, తోట మల్లయ్య, అప్పారావు,సీహెచ్‌ రమణయ్య, నూనె వెంకన్న, హనుమ, శ్రీను, పెరికి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్ట్‌

దమ్మపేట: హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్శిటీ భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ, విద్యార్థి సంఘాలు హైదరాబాద్‌లో ఆందోళన చేయనున్న నేపథ్యంలో.. మండలంలోని విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. మంగళవారం తెల్లవారుజామునే విద్యార్థి సంఘాల నాయకులను అదుపులోకి తీసుకుని, స్టేషన్‌కు తరలించారు.

ములకలపల్లి: హైదరాబాద్‌కు ధర్నాకు వెళుతున్న విద్యార్థి సంఘాల నాయకులను మంగళవారం పోలీసులు అరెస్ట్‌ చేశారు. డీవైఎఫ్‌ఐ సీనియర్‌ నాయకులు నిమ్మల మధు, ఏఐవైఎఫ్‌ సీనియర్‌ నాయకులు అనుమల సాయి తదితరులు ముందస్తు అరెస్ట్‌ చేశారు.

నిత్యావసరాలు అందజేత



బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందజేస్తున్న దాతలు

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల పంచాయతీ పరిధిలోని పిరాయిగూడెంలో అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు చర్ల ప్రభుత్వ జూనిర్‌ కాలేజీలో 2002–04 విద్యను అభ్యసించిన విద్యార్థుల బృందం మంగళవారం నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఒక్కో బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్‌ మంచి నూనె, ఇతర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం సొసైటీ డైరెక్టర్‌ ఆకుల లక్ష్మీపతిరావు, వాగే ఖాదర్‌ బాబా, యూత్‌ నాయకులు తెల్లం హరికృష్ణ, ముక్కెర శ్రీనివాస్‌, కారం నవీన్‌, ఇంటర్మీడియట్‌ పూర్వ విద్యార్థుల బృందం ప్రతినిధి గోసుల నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్న అరుణాచలక్షేత్రం ఆధ్వర్యంలో..

పిరాయిగూడెంలో అగ్ని ప్రమాదం వల్ల సర్వం కోల్పోయిన ఐదు కుటుంబాలకి ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం ఆలయ వ్యవస్థాపకులు శివనాగస్వామి చేతుల మీదుగా బాధితులకు నిత్యవసర వస్తువులు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నా అరుణాచలం సేవా విభాగం డైరెక్టర్‌ మోహన చారి, చిరంజీవి, భార్గవ్‌ కృష్ణ, నవీన్‌ రెడ్డి,అర్చకులు శ్రీవత్సవలు పాల్గొన్నారు.

అన్నదానం..



అన్నదానం చేస్తున్న లయన్స్‌ క్లబ్‌ సభ్యులు

అశ్వారావుపేట: అశ్వారావుపేట అమ్మ సేవా సదనంలో లయన్స్‌క్లబ్‌ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. లయన్స్‌ క్లబ్‌ సభ్యులు పెన్నాడ శ్రీనివాసరావు తండ్రి లక్ష్మీనారాయణ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్‌ అధ్యక్షులు దూపకుంట్ల దుర్గారావు, జిల్లా సభ్యులు యూఎస్‌ ప్రకాశరావు, ఎస్‌వీ సుబ్బారావు, శీమకుర్తి చక్రధరరావు తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

అశ్వారావుపేట: ఇటీవల మృతి చెందిన మిత్రుని జయంతి సందర్భంగా గొడబజారుకు చెందిన మోర్ల వెంకన్న ఆధ్వర్యంలో రోగులకు పాలు పండ్లు, యాచకులకు ఆహారం అందజేశారు. అశ్వారావుపేటకు చెందిన భాను అనే యువకుడు ఇటీవల మృతి చెందాడు. సోమవారం భాను జయంతి కావడంతో మోర్ల వెంకన్న స్నేహితులు, భాను కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మోర్ల నాగు, మహేష్‌, ఖాసీం, నాగు, మణికంఠ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్వీట్‌ బాక్సులు అందించాలి

మణుగూరుటౌన్‌: ఏరియాను బొగ్గు ఉత్పత్తిలో అగ్ర భాగాన నిలబెట్టిన కార్మికులకు స్వీట్‌ప్యాకెట్లు అందించే దిశగా ఆలోచన చేయాలని ఏరియా టీబీజీకేఎస్‌ బ్రాంచ్‌ ఉపాధ్యక్షుడు నాగెల్లి వెంకట్‌ అన్నారు. మంగళవారం జయశంకర్‌ భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రతికూల పరిస్థితుల్లోనూ యాజమాన్యంతోపాటు కార్మికులు రేయింబవళ్లు కష్టించి పనిచేసినట్లు తెలిపారు. సమావేశంలో ఇబ్రాయిల్‌, రామాచారి, పవన్‌కుమార్‌, రాజ్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

కొండరెడ్ల అభ్యున్నతికి ప్రణాళికలు

అభివృద్ధికి బాటలు వేస్తున్న ఐటీడీఏ

- ఆయిల్‌పామ్‌ సాగుకు పెద్దపీట
- స్వయం ఉపాధి కల్పనకు సర్వే
- నిర్మాణంలో వంతెనలు



పూసుకుంటలో కొండరెడ్లు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్‌ క్షేత్రం



పూసుకుంట అటవీ మార్గంలో నిర్మాణంలో ఉన్న వంతెన



వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాం రెడ్డి (ఫైల్‌)

మండల పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతమైన పూసుకుంట గ్రామంలో ఆదివాసీల తెగకు చెందిన కొండరెడ్లు జీవిస్తుండగా.. వారి అభ్యున్నతి, సర్వతోముఖాభివృద్ధి కోసం ఐటీడీఏ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఈ మేరకు వ్యవసాయ రంగం, ఇతర రంగాల్లో ముందుకు వెళ్లేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్‌ జితేష్‌ వి.పాటిల్‌, ఐటీడీఏ పీఓ రాహుల్‌ పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు.

దమ్మపేట: గత రెండు సంవత్సరాల క్రితం వరకు పూసుకుంటలో వ్యవసాయం చేయడానికి, త్రీఫేజ్‌ విద్యుత్తు సౌకర్యం లేదు. సాగుకు అవసరమైన నీటి బోరు, విద్యుత్‌ మోటారు, పెట్టుబడికి మూలధనం కొండరెడ్ల వద్ద లేదు. ఈ నేపథ్యంలో పూసుకుంటలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చెందించాలనే సదుద్దేశంతో రెండు సంవత్సరాల కిందట మాజీ మంత్రి జలగం ప్రసాదరావు గ్రామంలో త్రీఫేజ్‌ విద్యుత్‌ సౌకర్యం కోసం తగు కృషి చేశారు. ఆయన ట్రస్టు ద్వారా ఉచితంగా బోర్లు వేయించారు. దీంతో వ్యవసాయానికి మార్గం సుగమం అయింది. ఆపై జిల్లాలో ప్రధాన ఆదాయ వనరుగా ఉద్యాన పంట పామాయిల్‌ను, పూసుకుంటలో ప్రోత్సహించడానికి, ఐటీడీఏ భద్రాచలం ముందుకు వచ్చింది.

మంత్రి తుమ్మల చొరవ

ఇటీవల కాలంలో కొండరెడ్ల అభివృద్ధి, సమస్యలపై పూసుకుంట గ్రామంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొండరెడ్లు పామాయిల్‌ సాగు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అందులో భాగంగా ఈ పంటకు నూటికి నూరు శాతం సబ్సిడీతో.. సాగుకు అవసరమైన నీటి బోరు, విద్యుత్‌ మోటారు, విద్యుత్‌ కనెక్షన్‌, డ్రిప్‌ పరికరాలు తదితరాలను ఐటీడీఏ ద్వారా ఉచితంగా అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పామాయిల్‌ మొక్కలను ఉచితంగా అంజేయడం నుంచి వాటిని నాటడం, సాగు చేయడం తదితర అన్ని వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకం ద్వారా కూలీల ఖర్చును అందజేస్తామని ప్రకటించారు. మరోవైపు, వర్షాకాలంలో పూసుకుంటకు సమీపంలోనున్న ప్రధాన రహదారికి రావడానికి అడ్డంకిగా, నీరు ఉధృతంగా ప్రవహించే ప్రదేశాల్లో మూడు హైలెవల్‌ వంతెనలను మంజూరు చేయించిన మంత్రి తుమ్మల.. ఎంపీ రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణలతో కలసి వాటికి శంకుస్థాపన చేశారు.

ఆయిల్‌పామ్‌ సాగుకు అంకురార్పణ

మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్‌, ఐటీడీఏ పీఓ రాహుల్‌ పూసుకుంట గ్రామంలో సాగుకు అనువైన వ్యవసాయ భూములు, వాటి యజమానులను గుర్తించి, వివరాలను నమోదు చేసుకున్నారు. సుమారు 100 ఎకరాల వ్యవసాయ భూమి అందుబాటులో ఉండగా, 30 మంది రైతులు సాగు చేయడానికి అవసరమైన రాయితీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఐటీడీఏ ఆధ్వర్యంలో 12 సాగు నీటి బోర్లను వేయించి, మూడు విద్యుత్‌ మోటార్లను అమర్చి, వాటికి విద్యుత్‌ కనెక్షన్లు ఇచ్చారు. పామాయిల్‌ సాగు చేసేలా గిరిజన రైతులకు తగు అవగాహన కల్పించి, సుమారు పది ఎకరాల్లో ఆయిల్‌పామ్‌ మొక్కలు ఉచితంగా నాటించారు. అందులో అంతర పంటగా మునగ సాగును కూడా ప్రారంభించారు.

స్వయం ఉపాధికి సర్వే..



ఇంటింటా సర్వేను స్వయంగా చేస్తున్న జిల్లా కలెక్టర్‌, అధికారులు (ఫైల్‌)

పూసుకుంట గ్రామంలో మొత్తం 35 కుటుంబాలు ఉండగా.. వీరి ఆర్థిక స్థితిగతులను పెంపొందించేలా తగు ప్రణాళికలను రూపొందించడానికి ఇంటింటా సర్వేను జిల్లా కలెక్టర్‌ స్వయంగా ప్రారంభించారు. ఈ సర్వేలో వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను నమోదు చేసుకుని, ఆ వివరాల మేరకు స్వయం ఉపాధి కల్పన పథకాలను వంద శాతం రాయితీతో అందించనున్నారు. ప్రధానంగా చేపలు, గొర్రెల పెంపకం, వాణిజ్య వాహనాలు, కూరగాయల సాగు, కళాకృతుల తయారీ తదితర పథకాలను రూపొందించనున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌ పూసుకుంటలో పర్యటించి, ఎలక్ట్రిక్‌ రైస్‌ కుక్కర్‌లో అన్నం స్వయంగా వండి, కుక్కర్‌ వినియోగంపై గిరిజన మహిళలకు తగు అవగాహన కల్పించారు.

ఆయిల్‌పామ్‌ సాగు ప్రారంభించా..



గ్రామంలో నాకున్న రెండు ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్‌ సాగును ప్రారంభించాను. కాగా ఈ వ్యవసాయ భూమిలో సాగు నీటి బోరును గతంలో మాజీ మంత్రి జలగం ప్రసాదరావు ఉచితంగా వేయించారు. మొక్కలు నాటడం దగ్గర నుంచి అంతర పంట మునగ సాగు వరకు అవసరమైన వసతులు అన్నింటిని, మాకు ప్రభుత్వమే ఉచితంగా కల్పిస్తోంది. మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే, ఐటీడీఏ అధికారులు చేస్తున్న కృషికి ధన్యవాదాలు.

– యాట్ల పెద్ద నాగిరెడ్డి, పూసుకుంట రైతు

అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్నాం..



పూసుకుంట గ్రామంలో జరుగుతున్న వంతెనల నిర్మాణం, సాగునీటి బోర్లు తదితర అంశాలపై మంత్రి తుమ్మల సూచనల మేరకు ఎప్పటికప్పుడు సమీక్షించి.. పనుల పురోగతిని ఆయనకు తెలియజేస్తున్నాం. అతి త్వరలోనే వంతెన పనులను పూర్తి చేసి, ప్రారంభించాలనే దృఢ సంకల్పంతో మంత్రి తుమ్మల ఉన్నారు. పామాయిల్‌ సాగును ప్రోత్సహించే దిశగా వారికి ఐటీడీఏ కల్పించే రాయితీలను కొండరెడ్లకు వివరించి, అవగాహన కల్పిస్తున్నాం.

– కొయ్యల అచ్యుతరావు, గిరిజన నాయకుడు

అవగాహన కల్పిస్తున్నాం..



పూసుకుంట రైతులకు పామాయిల్‌ సాగుపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నాం. వారికి ఉచిత సాగునీటి వసతితో పాటుగా పామాయిల్‌ మొక్కలు నాటడం దగ్గర నుంచి దిగుబడి వచ్చేవరకు అన్ని అవసరాలను ఐటీడీఏ ద్వారా ఉచితంగా అందజేయనున్నాం. ప్రస్తుతం కొన్ని వ్యవసాయ భూముల్లో జామాయిల్‌ సాగులో ఉంది. ఆ పంట పూర్తి కాగానే ఆ భూముల్లో కూడా పామాయిల్‌ సాగును ప్రారంభించే దిశగా కృషి చేస్తాం.

– సందీప్‌, ఉద్యాన శాఖ అధికారి

సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

దమ్మపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియం పంపిణీ పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంగళవారం ప్రారంభించారు. మండల కేంద్రం, దమ్మపేట జీసీసీ కార్యాలయంలోని చౌక ధరల దుకాణంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. ఆహార భద్రత కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్నబియ్యం అందజేశారు. అంతకుముందుగా నెమలిపేట గ్రామ సమీపంలో ఎస్‌డీఎఫ్‌ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన వంతెన పనులను ప్రారంభించారు. దమ్మపేట శివారులోని కోర్టు ప్రాంగణంలో స్థానిక కాంగ్రెస్‌ నాయకుడు చిన్నశెట్టి యుగంధర్‌చే ఏర్పాటు చేయబడిన వాటర్‌ ప్యూరిఫైయర్‌ను ప్రారంభించారు. గోపాలపురం గ్రామంలో బొడ్రాయి, రామాలయ ప్రతిష్ఠాపన నిమిత్తం జరుగుతున్న పనులను పరిశీలించారు. స్వగ్రామం గండుగులపల్లిలో సన్నబియ్యం పంపిణీను ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంచార్జ్‌ తహసీల్దార్‌ వాణి, మండల కాంగ్రెస్‌ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్‌, కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి: చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండలాల్లో మంగళవారం తెల్లరేషన్‌ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణి ప్రారంభించారు. మండలకేంద్రం అన్నపురెడ్డిపల్లిలో డిప్యూటీ తహసీల్దార్‌ జగదీశ్వరి పథకానికి శ్రీకారం చుట్టారు. చంద్రుగొండ మండలంలోని గుర్రాయిగూడెంలో కాంగ్రెస్‌ నాయకులు పథాకాన్ని ప్రారంభించారు.



దమ్మపేట: సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే జారే, కాంగ్రెస్‌ నాయకులు

భద్రాచలంటౌన్‌: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమాన్ని గిరిజన సహకార సంస్థ రేషన్‌ దుకాణంలో ఎమ్మెల్యే డాక్టర్‌ తెల్లం వెంకట్రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌ రెడ్డి పేదప్రజలకు పోష్టకాహారం అందించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదతరులు పాల్గొన్నారు.



భద్రాచలంటౌన్‌: సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తెల్లం

అశ్వారావుపేటరూరల్‌: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో పేదలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్‌ పార్టీ నాయకులు జూపల్లి రమేష్‌బాబు అన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని షాప్‌ నంబరు 1లో ఆయన చేతుల మీదుగా తెల్ల రేషన్‌ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అలాగే మండల పరిధిలోని నారాయణపురం, వినాయకపురం, అచ్యుతాపురం, ఆసుపాక, మామిళ్లవారిగూడెంతోపాటు పలు చోట్ల ఉన్న రేషన్‌ షాపుల్లో కూడా సన్నం బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సొసైటీ అధ్యక్షుడు సీహెచ్‌ సత్యానారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్‌, తిర్నాటి శ్రీను, మిండా హరి, దివాకర్‌, అల్లాడి రామారావు, రేషన్‌ డిలర్లు నాగబండి పుల్లారావు, అల్లాడి తేజ పాల్గొన్నారు.



అన్నపురెడ్డిపల్లిలో పంపిణీని ప్రారంభిస్తున్న డిప్యూటీ తహసీల్దార్‌ జగదీశ్వరి



అశ్వారావుపేటరూరల్‌: ప్రారంభిస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

ప్రమాణ స్వీకారం..

భద్రాచలంఅర్బన్‌: భద్రాచలం బార్‌ అసోసియేషన్‌ నూతన కార్యవర్గం మంగళవారం భద్రాచలం జ్యూడిషల్‌ ఫస్ట్‌ క్లాస్‌ కోర్టు ఆవరణలోని మంగళవారం ప్రమాణ స్వీకారం చేసింది. భద్రాచలం బార్‌ అధ్యక్షుడిగా దేవదానం, ఉపాధ్యక్షుడిగా సున్నం రమేష్‌, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస చారి, కోశాధికారిగా నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా శారదతోపాటు నూతన కార్యవర్గమంతటినీ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన శ్రీమన్నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం భద్రాచలం జ్యూడిసియల్‌ ఫస్ట్‌ క్లాస్‌ మెజిస్ట్రేట్‌ శివనాయక్‌ చేతులు మీదుగా బార్‌ సభ్యులు ధ్రువీకరణ పత్రాలు అందకున్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు మాదిరెడ్డి రమణారావు, పడిసిరి శ్రీనివాస్‌, పామరాజు తిరుమలరావు, పలువురు సీనియర్‌, జూనియర్‌ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న న్యాయమూర్తి శివనాయక్‌

ప్రయాణికుల వెతలు తీరేనా?

- ఇరుకు బస్టాండ్‌..అరకొర సౌకర్యాలు
- ముందుకు కదలని నూతన బస్టాండ్‌ నిర్మాణం

మణుగూరుటౌన్‌: సింగరేణి, బీటీపీఎస్‌, హెవీవాటర్‌ప్లాంట్లు ఉన్న మండల కేంద్రం మణుగూరు బస్టాండ్‌ ఇరుకుగా ఉంది. అరకర సౌకర్యాలతో దర్శనమిస్తోంది. చుట్టూ ఉన్న ఏజన్సీ గ్రామాలతోపాటు రోజూ పదుల సంఖ్యలో మణుగూరు నుంచి హైదరాబాద్‌, విజయవాడ, రాజమండ్రి, వరంగల్‌ వంటి పట్టణాలకు వేలాది మంది ప్రయాణికుల రాకపోకలు సాగిస్తుంటారు. వందలాది వస్తువులను కార్గో ద్వారా తరలింపు జరుగుతుంది. ఇలాంటి ప్రాంతంలో ఇరుకు బస్టాండ్‌.. అరకొర సౌకర్యాలు స్వాగతం పలుకుతున్నాయి. సుమారు అర ఎకరం విస్తీర్ణంలో మణుగూరులోని వాసవీ సురక్షా బస్టాండ్‌లో కేవలం నాలుగు ప్లాట్‌ఫాంలు మాత్రమే ఉండటం ఇందుకు తార్కాణం.

శంకుస్థాపనకే పరిమితం

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మణుగూరు పట్టణానికి కేవలం నాలుగు ప్లాట్‌ఫాంలు కలిగి ఉన్న బస్టాండ్‌ మాత్రమే ఉండటంతో ఆర్టీసీ డిపో వద్ద ఉన్న ఖాళీ స్థలంలో నాటి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ రూ.5 కోట్లతో నూతన బస్టాండ్‌ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాటి నుంచి నేటి వరకు నిర్మాణం శిలాఫలకానికే పరిమితమైంది. కాగా గతేడాది నవంబర్‌లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి చిన్న బస్టాండ్‌ కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, నూతన బస్టాండ్‌ నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు.



బస్టాండ్‌ వద్ద పార్కింగ్‌ స్థలాన్ని మించి నిలిపి ఉంచిన వాహనాలు

భయం..భయం..

ఇరుకు బస్టాండ్‌లోనే కార్గో కోసం వచ్చే ఇతర వాహనాలు, పార్కింగ్‌ స్థలం కేటాయింపునకు మించి వాహనాలు నిలిపి ఉంచడంతో వచ్చే పోయే ఆర్టీసీ వాహనాలకు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. బస్టాండ్‌లో యథేచ్ఛగా వాహనాల నిలుపుదల, కార్గోలో వచ్చే వస్తువుల కోసం వివిధ కంపెనీల వాహనాలు ప్రవేశంతో ప్రమాదకర పరిస్థితితులున్నాయి.

మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

మండల కేంద్రంగా ఉన్న మణుగూరు వాసవీ సురక్షా బస్టాండ్‌లో సౌకర్యాలు మెరుగుపరచాలి. కొత్త బస్టాండ్‌ నిర్మించే వరకు ఇతర వాహనాలను బస్టాండ్‌ లోపలికి అనుమతించకుండా చర్యలు తీసుకోవాలి. పార్కింగ్‌ స్థలానికి మించి పార్క్‌ చేస్తున్న వాహనాలకు ప్రత్యామ్నాయ ప్రదేశం చూపించాలి.

– రాసమల్ల సాగర్‌, ప్రయాణికుడు

చర్యలు తీసుకుంటున్నాం..

పార్కింగ్‌ మించి వాహనాలు నిలుపుతున్న అంశంపై చర్యలు తీసుకుంటున్నాం. సింగరేణి సహకారంతో మినరల్‌ వాటర్‌ ప్లాంట్‌ ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. పార్కింగ్‌ ప్రదేశం దాటి ఉంచుతున్న వాహనాలకు తరచూ తనిఖీలు చేసి ఫైన్‌లు వేస్తున్నాం. ప్రైవేట్‌ వాహనాలు బస్టాండ్‌లోకి రావడం లేదు.

– శ్యామ్‌ సుందర్‌, ఆర్టీసీ డిపో మేనేజర్‌

కాంగ్రెస్‌ ప్రభుత్వంపై ఫిర్యాదు

ఎన్నికల ముందు పలు హామీలను ఇచ్చి ప్రభుత్వం ఏర్పడ్డాక వాటిని నెరవేర్చలేదని ఆరోపిస్తూ.. సీఎం, డిప్యూటి సీఎంపై బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో మంగళవారం పలుచోట్ల పోలీస్‌ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఆరు గ్యారంటీలు, 13 అంశాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ ప్రభుత్వం 16 నెలలు గడిచినా అమలు చేయడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

కరకగూడెం: బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షులు రావుల సోమయ్య ఆధ్వర్యంలో పార్టీ మండల కమిటీ కరకగూడెం పోలీసు స్టేషన్లో ఎస్సై రాజేందర్‌కు ఫిర్యాదు చేసింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోగు వెంకటేశ్వర్లు, రేగా సత్యనారాయణ బుడుగు రాము, గుడ్ల రంజిత్‌, బైరిశైటి చిరంజీవి, తాటి వెంగళరావు, పాయం నర్సింహారావు, కొమరం విశ్వనాథం, పోలేబోయిన నర్సింహారావు, పోలేబోయిన వెంకటేశ్వర్లు, మలకం వెంకటేశ్వర్లు, అతై సత్యనారాయణ, బోడ ప్రశాంత్‌, రావుల కనకయ్య, వెంకన్న, మైత వసంతరావు తదితరులున్నారు.

దుమ్ముగూడెం: బీఆర్‌ఎస్‌ మండల కన్వీనర్‌ కణితి రాముడు, కోకన్వీనర్‌ ఎండి.జానీపాషాలు స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో సీఐ బి.అశోక్‌కు ఫిర్యాదు చేశారు. వారివెంట మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

బూర్గంపాడు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బీఆర్‌ఎస్‌ నాయకులు ఎస్‌ఐ రాజేష్‌కు ఫిర్యాదు చేశారు. పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, సాధిక్‌ పాషా, కొనకంచి శ్రీనివాస్‌, సానికొమ్ము శంకర్‌ రెడ్డి, వలదాసు సాలయ్య, బొల్లు సాంబశివరావు,కర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో చేసిన ఫిర్యాదుదారుల్లో బీఆర్‌ఎస్‌ నాయకులు రావు జోగేశ్వరరావు, దొడ్డా రమేష్‌, యేసుబాబు, రావుల శ్రీను, ఊయ్యాల చిన్నవెంకటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీను, జిన్నా తదితరులున్నారు.

భద్రాచలంటౌన్‌: బీఆర్‌ఎస్‌ డివిజన్‌ నాయకుడు మానె రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. మండల పార్టీ కన్వీనర్‌ ఆకోజు సునీల్‌ కుమార్‌, రేపాక పూర్ణచంద్రరావు, జయప్రేమ్‌ కుమార్‌, ఏడుకొండలు, సూరిబాబు, ప్రసాద్‌, యువరాజు, కొల్లిపాక శివ, ఇమంది నాగేశ్వరరావు, రావూరి రవి కిరణ్‌, సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, ఏలూరు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: బీఆర్‌ఎస్‌ నాయకులు నాయకులు దార వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, మెడా మోహన్‌రావు, సూరా వెంకటేశ్వర్లు, వాసు, కేశోత్‌ శ్రీను, రాములు, పొండ్ల అంజన్‌రావులు స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పినపాక: బీఆర్‌ఎస్‌ పార్టీ పినపాక మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏడూళ్లబయ్యారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌ రెడ్డి, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, పీఏసీఎస్‌ చైర్మన్‌ రవివర్మ, జిల్లా నాయకులు పొనుగోటి భద్రయ్య, ముఖ్య నాయకులు బుల్లిబాబు, కాయం శేఖర్‌, ముక్కు నాసర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్‌: బీఆర్‌ఎస్‌ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్‌ ప్రకాశ్‌రావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయగా.. నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, వెంకన్న, సత్యవరపు సంపూర్ణ, వగ్గెల పూజ, ఫణింద్ర, మాజీ సర్పంచ్‌లు నారం రాజశేఖర్‌, సోని శివశంకర ప్రసాద్‌, ఆరేపల్లి గోవింద్‌, సంగీత వీర్రాజు, మోటూరి మోహన్‌, సోమని రాజారమేష్‌ తదితకెలె పాల్గొన్నారు.

ములకలపల్లి: బీఆర్‌ఎస్‌ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారిలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పుష్పాల సాయి, పుష్పాల హనుమంతు, ఐతంరాజు నాగేశ్వరరావు, కాంపాటి సోందు, తాళ్ల శ్రీను, యేసుపాక వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



దుమ్ముగూడెం: సీఐ అశోక్‌కు ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు



కరకగూడెం: ఎస్సై రాజేందర్‌కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు



దమ్మపేట: పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న బీఆర్‌ఎస్‌ బాధ్యులు